

ఎదగడానికి తగినంత స్థలం

లియోన్ – క్రొయేషియా

లియోన్ మొదటిసారి అతనికి 7 సంవత్సరాల వయసు ఉన్నప్పుడు మరుషెవెక్ లోని బైబిల్ క్యాంప్‌కు వెళ్ళాడు. అతని తల్లిదండ్రులు కూడా వారి చిన్నతనంలో అదే క్యాంప్‌కు వెళ్ళారు. 1972 నుండి కొనసాగుతున్న ఈ క్యాంప్, క్రొయేషియాలోని ఎడ్వెంటిస్ట్ కుటుంబాలకు ఒక వేసవికాలపు సంప్రదాయంగా మారింది.

మొదటి వారంలో లియోన్ కు, ప్రతిదీ మారిపోయినట్లున్నది."అక్కడ 50 నుండి 100 మంది పిల్లలు ఉన్నారు," "మాకు ప్రతిరోజూ బైబిల్ పాఠశాల జరిగేది,దానితో పాటు వర్క్‌షాప్‌లు పాటలు పాడటం, ఫోటోగ్రఫీ మరియు ఆటలు , మరియు ప్రతి సాయంత్రం రాత్రి భోజనం తర్వాత మేము దేవునికి ప్రార్థన చేసే వాళ్ళం" అని అతను జ్ఞాపకం చేసుకున్నాడు.

అయితే వీటన్నిటిలో అతనికి బేస్ బాల్ ఎక్కువగా గుర్తుండేది. అది అమెరికన్ బేస్ బాల్ కాదు, టెన్నిస్ బంతులు ఉపయోగించి యాభై సంవత్సరాలకు పైగా ఆడే ఒక సంప్రదాయ ఆట.

"మేము ప్రతి రోజు సాయంత్రం రాత్రి తొమ్మిది వరకు ఆడుచుండేవాళ్ళం.. మైదానమంతా నవ్వులతో నిండిపోయేది. క్యాంప్ అంతటిలో అది ముఖ్యమైన విషయం" అని లియోన్ చెబుతున్నాడు. ప్రతి వారాంతం, పిల్లలచే సిద్ధపరచబడిన సబ్బాతు కార్యక్రమంతో ముగుస్తుంది. తమ పిల్లలు ఏమి నేర్చుకున్నారో చూడడానికి వచ్చే తల్లిదండ్రులకోసం పిల్లలు పాటలు పాడటం,చిన్న నాటికలు ప్రదర్శించడం మరియు ఆరాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు.మరియు ప్రతి సంవత్సరం, పిల్లలు ఎడ్వెంటిస్ట్ లు కాని తమ ఇతర స్నేహితులను క్యాంపుకు తీసుకువచ్చేవారు.

గత సంవత్సరం ముగ్గురు యువకులు క్యాంప్ మీటింగులలో బాప్తిస్మం తీసుకున్నారు. వారిలో ఇద్దరు ఎడ్వెంటిస్ట్ లు, ఒకరు క్యాంప్ కు అతిథిగా వచ్చినవారు.క్యాంప్ మీటింగు ఆటల కంటే ఎక్కువగా, విశ్వాసముతో కూడిన క్రియలుగా లియోన్ హృదయంలో నాటుకుపోయింది. 2018లో లియోన్ ఫిజికల్ థెరపీ టెక్నాలజీని అభ్యసించడానికి మారుషెవెక్, హైస్కూల్ లో చేరినప్పుడు, మరో మార్పు జరిగింది.గతంలో వచ్చిన 13వ సబ్బాతు కానుకలతో ఒక నూతన బాలుర వసతిగృహం అప్పుడే ప్రారంభించబడింది. "ఆ హాస్టల్ ప్రత్యేకమైనది. ఆ హాస్టల్ గది తలుపులు తెరవడానికి తాళాలు లేవు; కార్డులు ఉండేవి. అది అచ్చం ఒక హోటల్ లాగా ఉండేది. పాత హాస్టల్ లో ఒక్కొక్క గదిలో నలుగురు విద్యార్థులు ఉండగా, కొత్త హాస్టల్ లో ఒక్కొక్క గదికి ఇద్దరు విద్యార్థులు ఉన్నారు. కొత్త గదులలో ఎయిర్ కండిషనింగ్, ఆధునిక ఫర్నిచర్, మరియు రెండు గదుల మధ్య ఉమ్మడి స్నానాలగది సౌకర్యం ఉన్నాయి.

ఇది ఆధునికంగా, శుభ్రంగా, సౌకర్యంగా ఉంది. మరియు విద్యార్థి క్లబ్, హాస్టల్ కు అనుసంధానించబడింది. సమీపంలో బాస్కెట్‌బాల్ మరియు వాలీబాల్ మైదానాలు ఉన్నాయి. ఇవి సహజంగా స్నేహాలు ఏర్పడిన ప్రదేశాలు"అని లియోన్ చెబుతున్నాడు.

లియోన్ తరానికి, కొత్త హాస్టల్ కేవలం ఒక భవనం కాదు. అది ఇల్లు. కొంతమంది పాత విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని కలిగే ఆనందించారు. కొత్తహాస్టల్లో ఉండే విద్యార్థులకు, అది వారి జీవితానికి ఒకఅధ్యయన కేంద్రంగా,సంతోషించడానికి, విశ్వాసం గురించి మాట్లాడడానికి మరియు సమాజాన్ని నిర్మించుటకు ఒక అనువైన స్థలంగా ఉన్నది. వృత్తి శిక్షణ కోసం వచ్చిన విద్యార్థులు కూడా లోతైన ఆధ్యాత్మిక సంబంధితమైనది కనుగొన్నారు. లియోన్ చిన్నతనంలో తన స్కూల్ ప్రధానోపాధ్యాయుడితో, తాను పెద్దవాడయ్యాక, వారమంతా భవనాలు మరియు కట్టడాల నిర్మాణంలో రాళ్లతో పని చేసే నిపుణుడి గాను, మరియు సబ్బాతు దినమందు నేను పాస్టర్ గాను అవ్వాలనుకుంటున్నాను, అని చెప్పాడు. కానీ హైస్కూల్లో ఉండగానే క్రీడలు, శరీర నిర్మాణ శాస్త్రం మరియు మానవ శరీరం పట్ల ఇష్టం పెంచుకున్నాడు. అందుచేత ఫిజికల్ థెరపీ కోర్స్ ను ఎంపిక చేసుకొని, చదువు పూర్తి చేసి తదుపరి విద్యకు సిద్ధమయ్యాడు.లియోన్ హైస్కూల్ చివరి సంవత్సరంలో ఉన్నప్పుడు, అతనికి ఒక ఆలోచన వచ్చింది. "నాకు ఈ ఆలోచన ఎప్పుడు మొదయ్యిందో తెలియదు," కానీ పాస్టర్ కోర్స్ చదవాలన్న ఆలోచన వదలలేదు. అది మరింతగా పెరిగింది.లియోన్ ప్రొఫెసర్లతో మాట్లాడటం ప్రారంభించాడు. తన స్నేహితురాలితో, తన తల్లిదండ్రులతో,కలిసి అతనుప్రార్థించాడు. దేవుని పిలుపుపై స్పష్టత వచ్చింది.అతను మారుసెవెక్లో చేరి థియాలజి చదివి బి.ఎ పూర్తి చేసాడు. నేడు, 24 సంవత్సరాల వయస్సులో, వివాహం చేసుకొని , ఒక సహాయక పాస్టరుగా అతను ఒక పనిచేస్తున్నాడు. అయినను తాను చిన్నతనంలో హాజరైన బైబిల్ క్యాంపును మరచిపోలేదు.

కొన్ని సంవత్సరాలు గడిచాక, లియోన్ యవ్వనస్థులకు సలహాదారుడిగా, బైబిల్ బోధకుడిగా, ఆ తర్వాత లెక్చరర్‌గా పనిచేసాడు. అతను చాలా మందిని గమనించాడు. పిల్లల కోసం చాలా కార్యక్రమాలు ఉన్నాయి, కానీ టీనేజ్ పిల్లల కోసం చాలా కొద్ది కార్యక్రమాలు ఉన్నాయి. క్రొయేషియా మరియు స్లోవేనియా అంతటా ఉన్న టీనేజ్ పిల్లల కోసం వారాంతంలో, "టీన్ కనెక్ట్" అనే ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రారంభించడంలో మరియు నడిపించడంలో కూడా సహాయం చేశాడు. వీటితోపాటు, మేము ఎల్లప్పుడూ "వృద్ధుల గృహాలను సందర్శించడం. క్యాంపస్ శుభ్రం చేయడం, కరపత్రాలు పంపిణీ చేయడం, కమ్యూనిటీ-శిబిరాలు, వసతి గృహాలు, ఆరాధన, మరియు సేవ మొదలగు మిషన్ కార్యకలాపాలను కలిగి ఉంటాము."అని లియోన్ అంటున్నారు.కొత్త హాస్టల్ ప్రారంభమైనప్పుడు, ఏ బాలుడు అక్కడ నివసిస్తాడో లేదా దేవుడు వారిని ఏ విధంగా పిలుస్తాడో ఎవరూ ఊహించలేకపోయారు. కానీ ఆ ఏర్పాటు వారికి ఆధ్యాత్మికంగా ఎదగడానికి, ఒక సమాజములో భాగం కావడానికి మరియు దేవుని స్వరాన్ని వినడానికి తగిన అవకాశాన్ని కల్పించింది.

నేడు, లియోన్, జాగ్రెబ్ ఎడ్వెంటిస్ట్ చర్చిలో బైబిల్ అధ్యయనాలు మరియు యువజన కార్యక్రమాలను నడిపించడంలో సహాయపడుతూ సేవ చేస్తున్నారు; ఎడ్వెంటిస్ట్ విద్య మరియు సంఘ జీవనం ద్వారా రూపుదిద్దుకున్న క్రొయేషియన్ నాయకుల కొత్త తరంలో ఆయన ఒకరు. 2017 మొదటి త్రిమాసంలోని 13వ సబ్బాతు కానుకలు , మరుసెవెక్ హాస్టల్ నిర్మాణానికి సహాయపడింది, మరియు లియోన్ వంటి విద్యార్థులు ఆ కానుక ద్వారా ఎంతో ప్రయోజనం పొందారు. ప్రస్తుతం జాగ్రెబ్‌లో, భూకంపం వల్ల నష్టపోయిన ఒక సంఘం , యువత, కుటుంబాలు మరియు దేవుని గురించి తెలుసుకోవాలనుకునే వారు ఆరాధన మరియు సేవ కోసం సమావేశమయ్యే స్థలాన్ని తిరిగి నిర్మించడానికి ప్రయత్నిస్తోంది. మీరు సమర్పించుచున్న కానుకలు విశ్వాసం వృద్ధి చెందే స్థలాలను రూపొందించడంలో సహాయపడతాయి.